స్కెచ్ :

# ఆహార సమస్య

బి. విద్యాసాగర్

ఆరోజు వొక రాజకీయనాయకుడు బహిరంగసభలో వుపన్యసిస్తున్నాడు. సభకు చాలామంది విచ్చేశారు. అలవాటుప్రకారం గంట ఆలస్యంగానే సభప్రారంభం అయింది. నాయకుడు తన వుపన్యాసంలో ఆహారసమస్య పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం మున్నగు సమస్యలు ప్రస్తావించాడు "సోదరులారా! ఈనాడు దేశంఅంతా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆహారధాన్యాలు లభించకపోవడం, ధరలు విపరీతంగా పెరిగిపోవడం, ప్రజలు వీటికి వ్యతిరేకంగా చిందులు, ప్రదర్శనలు, వూరేగింపులు జరుపడం మీకు అందరికి తెలిసిన విషయమే! అసలు ఆహారసమస్యఅనేది మనం అంటే ప్రజలు సృష్టించుకున్న దే! దేశంలో సమృద్ధిగా ఆహారధాన్యాలు పండుతున్నాయి అయితే, అవి ప్రజలకు లభ్యంకావడంలేదు. కారణం రైతులు. వర్తకులు ఆహారధాన్యాలను తమ గోడౌన్సులో నిలవచేసుకొని, బ్లాక్ మార్కెట్లో అధికధరలకు అమ్ముకుంటున్నారు ప్రభుత్వం రైతులవద్దనుంచి కొనుగోలుచేసి, సరసమయిన ధరలకు రేషన్‌షాపులద్వారా ప్రజలకు సప్లయిచేద్దామంటే, వీలుకాకుండా వుంది దీనికి కారణం ప్రజలుబ్లాక్ మార్కెట్లో వర్తకులువద్దనుంచి కొనడానికి సిద్ధపడుతున్నారు అలాకాక, అసలుబ్లాకులో యేవస్తువు ప్రజలుకొనకూడదని నిర్ణయించుకుంటే వర్తకులు, రైతులు గత్యంతరంలేక సరసమయిన ధరకు అమ్ముతారు మనం బ్లాకుమార్కెట్ ప్రోత్సహిస్తున్నంతకాలం ధరలు తగ్గవు.

మరొక్కవిషయం. చాలామంది, తమకు అవసరంవున్నా లేకపోయినా ముందుగానే ఆహారధాన్యాలు, పంచదార వొక్కసారి కొనుక్కొని నిలువచేసుకుంటున్నారు దానివలన బజారులో మనం కొందామంటే సరుకుకనుపించకుండా మాయంఅవుతున్నది. కనుక మీరంతా మీకు అవసరంఅయినంత బియ్యం, గోధుములు, పంచదారమాత్రమే కొనుక్కోమని విజ్ఞప్తిచేస్తున్నాను తర్వాత మీరు ఆహారవిషయంలోకూడా పొదుపు అలవరచుకోవాలి మీకు ఆకలయినంత మాత్రమేతినండి ఊరికేవండివృధా చేయవద్దు. పెద్దపార్టీలు యేర్పాటుచేసి, ఆహారాన్ని వృధాచేయకండి. ఒకవేళ అన్నం, యితరపదార్థాలు మిగిలితే ముష్టివాళ్ళకు వేయండి, పుణ్యందక్కుతుంది. ఒకపేదవాడి కడుపునిండుతుంది

రైతులు తమఆహారధాన్యాలను ప్రభుత్వానికి విక్రయించి, సరసమయిన ధరలలో ప్రజలకు లభ్యమయేటట్లుచేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అలాకాక, నిలువచేసి బ్లాకులో విక్రయిస్తే, ప్రభుత్వం తగినచర్యలు తీసుకుంటుంది. హోటళ్ళలో ధరలు పెరిగినాయి దీనికి కారణం" అంటూ వుపన్యసిస్తున్నాడు

ఇంతలో ఇయన నౌకరు పరుగెత్తుకొచ్చి "అయ్యగారు ఎవరో మనగోడౌన్ మీదదాడిచేసి, బియ్యం గోధుములు, పంచదార బస్తాలు ఎత్తుకుపోయారు. అమ్మగారు మిమ్మల్ని వెంటనే రమ్మన్నారు" అన్నాడు ఈమాటలు జనానికి వినపడుతునేవున్నాయి నాయకుడు హడావుడిగా ఇంటికి పరుగెత్తాడు.

---

## వేలం ప్రకటన

బాపట్ల అరిపనలు డిస్ట్రిక్టు
మున్సబు కోర్టులో
S. C. 259/72

ముప్పాళబాపయ్యచౌదరి —వాది

1) గండు రామక్రిష్ణ
2) యీ సత్యనారాయణ

—ప్రతివాద్లు

గార్లకు సాకిన్ అడిగమెట్ట
1-9-860 హైదరాబాదు—7

యీనెంబరులో వాదిమీమీద ఖాతాబాకికిన్ని ప్రోనోటుబాకికిన్ని కలిపి రు 241-50Psలున్నూ దావా లేగా మిఅకు పణలున్నూ కోర్టువారు 24-9-73 తేదీ వాయిదావేసినారుగాన ఆరోజుపగలు 11 గంటలున్నూ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను

P. నాగభూషణశాస్త్రి
Advocate for Plaintiff